# నేటి నుంచి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ




షాద్‌నగర్‌రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో వెంకటమాధవరావు

- మండలం, మున్సిపాలిటీ స్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధుల సమీక్ష
- ఆయా గ్రామాల్లో సభల నిర్వహణ తేదీల ప్రకటన
- దరఖాస్తు చేసుకోవాలని సూచన

షాద్‌నగర్‌రూరల్, డిసెంబర్27: ఫరూఖ్‌నగర్ మండలంలోని అన్ని గ్రామాలతో పాటు షాద్‌నగర్ మున్సిపాలిటీలోని వార్డుల్లో గురువారం నుంచి ప్రజాపాలన దరఖాస్తులను అధికారులు స్వీకరించాలని షాద్‌నగర్ ఆర్డీవో వెంకటమాధవ రావు గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులకు సూచించారు. షాద్‌నగర్ మండల పరిషత్ కార్యాలయంలో జడ్పీటీసీ వెంకట్రాంరెడ్డి, ఎంపీపీ ఖాజాఇద్రీస్ అహ్మద్, తహసీల్దార్ పార్థసారథి, ఎంపీడీవో వినయ్‌కుమార్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మౌనిక, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

**పకడ్బందీగా చేపట్టాలి**

షాబాద్ : ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలని ఎంపీపీ ప్రశాంతిరెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో అనురాధ అధ్యక్షతన ప్రజాపాలన కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. దరఖాస్తు చేసుకునేవారు తప్పనిసరిగా రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్‌లు దరఖాస్తు ఫారానికి జత చేసేలా సిబ్బంది జాగ్రత్తలు పాటించాలన్నారు. గురువారం ఉదయం 8గంటల వరకు ఆయా గ్రామాల్లో గ్రామసభలు మొదలు పెట్టాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ చిన్నప్పలనాయుడు, ఎంపీవో హన్మంత్‌రెడ్డి, వ్యవసాయాధికారి వెంకటేశం, ఏపీవో వీరాసింగ్, ఏపీఎం నర్సింహులు, ఏఈలు శ్రీదివ్య, శారద, డాక్టర్లు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**అర్హులకు పథకాలు అందిస్తాం**

నందిగామ : ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీవో బాల్‌రెడ్డి అన్నారు. ఆరు గ్యారెంటీల అమలు లబ్ధిదారుల ఎంపికపై అధికారులు, మండల ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మధ్యవర్తులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అయ్యప్ప, ఎంపీటీసీలు చంద్రపాల్‌రెడ్డి, కొమ్ము కృష్ణ, కుమారస్వామిగౌడ్, కో ఆప్షన్ మెంబర్ బేగ్, సర్పంచ్ రాములమ్మ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

**సమర్థవంతంగా నిర్వహించాలి**

ఇబ్రహీంపట్నంరూరల్ : ప్రజాపాలన కార్యక్రమాన్ని గ్రామాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీపీ కృపేశ్ అధికారులను ఆదేశించారు. ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలనపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటమ్మ, తహసీల్దార్ అన్వర్, ఎంపీవో లక్పతీనాయక్, ఏఈ ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

**సద్వినియోగం చేసుకోవాలి**

ఇబ్రహీంపట్నం : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల అభ్యర్థుల ఎంపిక కోసం నేటి నుంచి నిర్వహించనున్న గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి అన్నారు. గ్రామసభల్లో అభయహస్తం, పింఛన్లు, గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా వంటి పథకాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

**ఆమనగల్లు :** లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గురువారం నుంచి జనవరి 6 వరకు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఎంపీడీవో ఫారూఖ్ హుస్సేన్, మున్సిపల్ కమిషనర్ శ్యామ్ సుందర్ వేర్వేరుగా వెల్లడించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్యామ్‌సుందర్ అధ్యక్షతన మున్సిపల్‌లోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్యామ్‌సుందర్ వార్డుల వారీగా షెడ్యూల్ విడుదల చేశారు. 28వ తేదీన 1,2,3 వార్డుల్లో, 29న 4,5,6 వార్డుల్లో, 30న 7, 8, 9 వార్డుల్లో, జనవరి 2న 10,11వ వార్డుల్లో, జనవరి 3న 12,13 వార్డుల్లో, 4న 14,15 వార్డుల్లో , 5,6వ తేదీల్లో మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.

**శంకర్‌పల్లి** : పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమంపై అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో ప్రభాకర్, జడ్పీటీసీ గోవిందమ్మ, తహసీల్దార్ సురేందర్, ఎంపీడీవో వెంకయ్య, ఏఎంసీ చైర్మన్ పాపారావు, సీఐ వినాయకరెడ్డి, అధికారులు సురేశ్‌బాబు, గీత పాల్గొన్నారు.

**కడ్తాల్ :** గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. గురువారం రావిచేడ్, న్యామతాపూర్, మక్తమాదారం, 29న చల్లంపల్లి, సాలార్‌పూర్, అన్మాస్‌పల్లి, గాన్గుమార్లతండా, 30న మైసిగండి పెద్ద వేములోనిబావితండా, గడ్డమీదితండా, జనవరి 2న కర్కల్ పహాడ్, నార్లకుంటతండా, వాసుదేవ్‌పూర్, బాలాజీనగర్ తండా, 3న ఏక్వాయిపల్లి, గోవిందాయిపల్లితండా, ముద్విన్, మర్రిపల్లి, 4న చరికొండ, పల్లెచెల్కతండా, కడ్తాల్, కొండ్రిగానిబోడుతండాలో గ్రామసభలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో వివరించారు.

**మంచాల :** ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గురువారం ఆరుట్ల, పీసీతండా గ్రామాల్లో, 29న మంచాల, 30న లోయపల్లి, ఆంబోత్‌తండా, జనవరి 2న బండలేమూరు, చెన్నారెడ్డి గూడ, ఆగపల్లి, కాగజ్‌ఘాట్, తిప్పాయిగూడ, చిత్తాపూర్, 3న బోడకొండ, ఎల్లమ్మతండా, తాళ్లపల్లి గూడ, లింగంపల్లి, దాద్‌పల్లి, చీదేడు, జనవరి 4న జాపాల, అస్మత్‌పూర్, రంగాపూర్, నోముల, సత్తితండా, కొర్రవాని తండా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ జాటోతు నర్మద, ఈవోఆర్డీ తేజ్‌సింగ్ పాల్గొన్నారు.

**అబ్దుల్లాపూర్‌మెట్ :** గురువారం అబ్దుల్లాపూర్, అనాజ్‌పూర్, 29న బండిరావిర్యాల, బాటసింగారం, కుత్బుల్లాపూర్, గౌరెల్లి, 30న తారామతిపేట, చిన్నరావిర్యాల, కవాడిపల్లి, లష్కర్‌గూడ, వచ్చేనెల 2న మజీద్‌పూర్, గుంతపల్లి, ఇనాంగూడ, బాచారం, 3న జాఫర్‌గూడ, పిగ్లిపూర్, గండిచెర్వు, బలిజగూడ గ్రామాల్లో సదస్సులు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

**యాచారం:** ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కొప్పు సుకన్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమంపై సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద నూతన రేషన్ కార్డులు, పింఛన్‌ల కోసం అధికారులు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీవో ఉమారాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**వార్డుల వారీగా ప్రజాపాలన**

పెద్దఅంబర్‌పేట : మున్సిపాలిటీలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కమిషనర్ ఎస్ రవీందర్‌రెడ్డి కోరారు. బుధవారం మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారంలోని వార్డు కార్యాలయంలో చైర్‌పర్సన్ చెవుల స్వప్న అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. గురువారం నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమం ఏర్పాట్ల గురించి చర్చించారు. మొత్తం 24 వార్డుల్లో కార్యక్రమం నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణారెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం** : ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు పట్నం మున్సిపాలిటీ అధికారులు బుధవారం ఏర్పాట్లను పూర్తి చేశారు. 1వ వార్డు ఉర్దూ మీడియం పాఠశాలలో, 2వ వార్డు యాదవ సంఘం భవనంలో, 3వ వార్డు ఎస్సీ కమ్యూనిటీ హాల్ పక్కన, 4, 5వ వార్డులు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వెంకటనగర్ కాలనీ, 6వ వార్డు మహంకాళి దేవాలయం ప్రాంగణం, 7వ వార్డు అంగన్‌వాడీ కేంద్రం సీతారాంపేట్, 8వ వార్డు ప్రభుత్వ బాలికల పాఠశాల, 9వ వార్డు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఎంబీఆర్ నగర్, 10వ వార్డు వార్డు ఆఫీస్ ఖానాపూర్, 11వ వార్డు ప్రాథమిక పాఠశాల కేవీ తండా, 12వ వార్డు అంగన్‌వాడీ కేంద్రం కేవీ తండా, 13వ వార్డు ఐబీ డాగ్‌బంగ్లా, 14వ వార్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శేరిగూడ, 15వ వార్డు వార్డు ఆఫీస్ శేరిగూడ, 16వ వార్డు జడ్పీ హైస్కూల్ శేరిగూడ, 17వ వార్డు దాసరి సంఘం భవనం, 18వ వార్డు పాత బస్టాండ్, 19వ వార్డు ఓసీ కమ్యూనిటీ హాల్, 20వ వార్డు మహంకాళి దేవాలయం, 21వ వార్డు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, 22, 23వ వార్డులు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, 24 వార్డు ముదిరాజ్ సంఘం భవనాలను కేటాయించారు.



శంకర్‌పల్లి :సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి

## ప్రతి దరఖాస్తును తీసుకోవాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

షాద్‌నగర్, డిసెంబర్ 27: ప్రజా పాలనలో ప్రతి దరఖాస్తును తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ఆరు గ్యారెంటీలను ప్రతి కుటుంబానికి అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. తెల్ల రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డులు దరఖాస్తుతో జత చేయాల్సి ఉంటుందని, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి నెల మహిళలకు రూ. 2500 ఆర్థికసాయం, గ్యాస్ సిలిండర్ రూ. 500కు, రైతు భరోసా పథకం ద్వారా రైతులకు ప్రతి సంవత్సరం ఎకరానికి రూ. 15వేలు, ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇల్లు లేనివారికి, అర్హులైన కుటుంబానికి ఇంటి నిర్మాణానికి ఆర్థికసాయం, గృహజ్యోతి పథకం ద్వారా పేద కుటుంబానికి ప్రతి నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్, చేయూత పథకం ద్వారా రూ. 4వేల పింఛన్, దివ్యాంగులకు రూ.6వేల ఫింఛన్ పొందేందుకు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బాబర్ ఖాన్, చెన్నయ్య, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## అర్హుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

మొయినాబాద్, డిసెంబర్ 27 : ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. నేటి నుంచి జరుగనున్న ప్రజా పాలన కార్యక్రమానికి సమాయత్తం చేయడానికి బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వివిద శాఖల అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పథకాలకు దరఖాస్తులు చేసుకుంటారని, అందరి నుంచి దరఖాస్తులు తీసుకుని గ్రామ సభల్లో నిజమైన అర్హత గల వారిని ఎంపిక చేయాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్, ఎంపీపీ నక్షత్రం, జడ్పీటీసీ కాలె శ్రీకాంత్, ఎంపీడీవో సంధ్య, డీటీ వినోద్, మండల వ్యవసాయ అధికారి రాగమ్మ, సూపరింటెండెంట్ సులోచన, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకుంటున్న జడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి

## ఘనంగా జడ్పీటీసీ జన్మదిన వేడుకలు



జడ్పీటీసీకి కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి

షాబాద్, డిసెంబర్ 27: జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు తీగల కృష్ణారెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర యువనేత కార్తిక్‌రెడ్డి హాజరై అవినాశ్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు ఉదయం నగరంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను అవినాశ్‌రెడ్డి కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఆయా మండలాల అధ్యక్షులు నర్సింగ్ రావు, ప్రభాకర్, పీఏసీఎస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు శ్రీనివాస్‌గౌడ్, నర్సింహారెడ్డి, వెంకటయ్య, నాయకులు రాజేంద్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాజేందర్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, వెంకట్ యాదవ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★ **I, AMTHAMOLA SANTHOSH REDDY, S/o.** Late Amthamola Hanmanth Reddy, R/o. 9-57/4/C5, Sriramnagar Colony, Shankerpally (M), K.V.Ranga Reddy (Dist.), 501 203-T.S. Changed My Name as "SAMA SANTHOSH REDDY" for all future Documents purpose, vide affidavit Dated 26-12-2023.
**NT-313094**

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.